www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 06 | నవంబర్ | 2026
పేజీలు : 8

ప్రకృతి ప్రకోపం.. కుదేలైన రైతన్న





-సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో రికార్డు స్థాయి వర్షపాతం
-తెగిన చెరువులు, కుంటలు.. పంటలకు భారీ నష్టం
-బేతుపల్లి ఘటనలో అందరూ సురక్షితం
-అధికారుల పనితీరు భేష్ : మంత్రులు తుమ్మల, పొంగులేటి



ప్రజాపక్షం/ఖమ్మం : ప్రకృతి పగ చల్లారినట్లు లేదు. నిన్న మొన్నటి వరకు ఎలినినో ప్రభావంతో పగటి ఉష్ణోగ్రతలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరో పక్క భూగర్భ జల మట్టం రోజు రోజుకు తగ్గిపోతూ వర్షాభావ పరిస్థితులతో రైతులను తీవ్ర ఇబ్బందులు పెట్టింది. ఇది చాలదన్నట్లు ఒక్కసారిగా మురసు రూపంలో విరుచుపడింది. రికార్డు స్థాయిలో 36 గంటల్లో 42 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. దీనితో చెరువులు, కుంటలు తెగిపోయాయి. జన జీవితం అతలాకుతలమైంది. అశ్వారావుపేట నియోజక వర్గంలో అంకమ్మ చెరువు, అచ్యుతాపురంలో రెండు చెరువులు తెగిపోయాయి. మూడున్నర కోట్లతో పనులు చేపట్టిన పెద్దవాగు ప్రాజెక్టుకు మరోసారి గండిపడింది. అశ్వారావుపేట నియోజక వర్గంలో ఈ పరిస్థితి నెలకొనగా సత్తుపల్లి మండలంలోని బేతుపల్లి చెరువుకు వరద పోటేత్తడంతో భయానిక పరిస్థితి ఏర్పడింది. అధికార యంత్రాంగం అప్రమత్తమై ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారు.

మిగతా 2లో..



మురసు బాధిత రైతులను ఆదుకోవాలి



-తక్షణం సర్వే చేపట్టి పరిహారం అందించాలి
-రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు

ప్రజాపక్షం/ ఖమ్మం : మురసు బాధిత రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు ప్రారంభించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. మురసు తుఫాన్ ఉమ్మడి ఖమ్మంజిల్లాలో రైతాంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసిందని ఆయన తెలిపారు. ఈ మేరకు గురువారం హేమంతరావు ఒక ప్రకటన విడుదల చేశారు. సత్తుపల్లి, అశ్వారావుపేట, పెనుబల్లి, కల్లూరు, దమ్మపేట, తల్లాడ, సుజాతనగర్, పాల్వంచ, కొణిజర్ల మండలాల్లో రైతాంగాన్ని

మిగతా 2లో..

ఒక ఘటన.. ఇద్దరు మంత్రులు





-ఇబ్బందులు పడ్డ అధికారులు

ప్రజాపక్షం/ఖమ్మం : ఒక ఘటన... ఇద్దరు మంత్రులు చిన్న సమన్వయ లోపంతో అధికార యంత్రాంగం తీవ్ర ఇబ్బందులుపడింది. మురసు తుఫాన్ కారణంగా బేతుపల్లి చెరువుకు భారీగా వరద రావ డం, కొందరు మత్స్యకారులు వరదలో చిక్కుకోవడం జరిగింది. వారిని రక్షించే క్రమంలో ఎన్డిఆర్ఎఫ్‌కు చెందిన బృందం పడవలపై బయలు దేరి వాగులో కొట్టుకుపోయారు. మొత్తానికి తీవ్ర నిరీక్షణ తర్వాత అంత శుభమే జరిగింది. అటు మత్స్యకారులు, ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ రక్షణ బృందాలు సురక్షితం గా బయటపడ్డాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక అధికారులతో పాటు కలెక్టర్‌ను అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటూ సలహాలు ఇచ్చారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం అధికార యంత్రాంగంతో ఎప్పడికప్పుడు మాట్లాడుతూ వచ్చారు. గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బేతుపల్లి వద్దకు చేరుకుని అధికారులతో మాట్లాడి మీడియా సమావేశం ఏర్పాటు చేశా రు. కొద్దిగా ఇటు ఇటుగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇద్దరు మంత్రులు ఒకే ఘటనకు సంబంధించి అతి కొద్ది సమయంలోనే మీడియా సమావేశాలు, అధికారులతో సమీక్షలు నిర్వహించడంతో స్థానిక అధికారులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. వరద సమయంలోనూ వర్గబేధం బహిర్గతమైంది. అశ్వారావుపేట శాసన సభ్య లు జారే ఆదినారాయణ, కార్పొరేషన్ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు మంత్రి తుమ్మల పర్యటనలో పాల్గొనలేదు. సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఇద్దరు మంత్రుల కార్యక్రమంలోనూ పాల్గొనడం గమనార్హం.

సత్వరం నివేదికలు తయారు చేయండి

-దీర్ఘకాలిక ప్రయోజన పనులకు ప్రాధాన్యతనివ్వండి
-సమీక్షలో మంత్రి తుమ్మల



ప్రజాపక్షం/ఖమ్మం : మురసు తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలకు సంబంధించి తక్షణం నివేదికను తయారు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న రహదారులు, పంటలు, వంతెనలు, విద్యుత్ వ్యవస్థను త్వరితగతిన పునరుద్ధరించాలని సూచించారు.

మిగతా 2లో..

శెభాష్ కలెక్టర్ గారు

-అలింగనం చేసుకున్న మంత్రి తుమ్మల
-కలెక్టర్ పనితీరుకు మంత్రుల ప్రశంసలు



ప్రజాపక్షం/ ఖమ్మం : ఒక విపత్కర పరిస్థితి. అనుకోని విధంగా మురసు రూపంలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు బేతుపల్లి చెరువుకు వరద పోటేత్తింది. అదే సమయంలో కొందరు మత్స్యకారులు తమ వలల కోసం చెరువు వైపుకు వెళ్లి వరదలో చిక్కుకున్నారు. ఒకవైపు ఉప్పేంగిన వరద, మరో వైపు చిమ్మ చీకటి. తొమ్మిది మంది ప్రాణాలను రక్షించాల్సిన సమయంలో ఖమ్మంజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో రక్షణ బృందాలను రంగంలోకి దింపారు. తెల్లవార్లు అక్కడే ఉండి ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షిస్తూ

మిగతా 2లో..

ప్రకృతి ప్రకోపం.. కుదేలైన రైతన్న







(మొదటిపేజీ తరువాయి)

బుధవారం సాయంత్రం కొందరు మత్స్యకారులు వరద ఉధృతికి వలలు తెగి పోకుండా సరి చేసుకునేందుకు వెళ్లి వరదల్లో చిక్కుకున్నారు. వారిని రక్షించేం దుకు వెళ్లిన ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ప్రమాదంలో చిక్కుకు న్నాయి. వీరు వెళ్తున్న రెండు బోట్లు వరద ఉధృతికి నీటిలో కొట్టుకుపోయాయి. దీనితో 10 మంది సిబ్బంది గల్లంతయ్యారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, కొత్తగూడెం ఎస్‌పి రోహిత్ రాజ్ అక్కడే ఉండి పరిస్థితిని సమీక్షిస్తూ స్థాని కుల సహకారంతో గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం ఐదు గంటలకు సిబ్బంది ఆచూకీ తెలుసుకుని కాపాడారు. అటు మత్స్యకారులు ఇటు ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది సురక్షితంగా బయటపడడంతో అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కల్లూరు,పెనుబల్లి, తల్లాడ, వేంసూరు, సత్తుపల్లి, అశ్వారావుపేట, దమ్మపేట, ముల్కలపల్లి, అన్నపు రెడ్డిపల్లి, సుజాతనగర్, చండ్రుగొండ, పాల్వంచ తదితర ప్రాంతాలలో మురసు తుఫాన్ తాకిడికి పంటలు బాగా దెబ్బతిన్నాయి. భారీ వర్షానికి కోతకు వచ్చిన పొలాలు నేలకొరిగాయి. ఇప్పట్లో వరి పంట కోసే పరిస్థితి కనిపించడం లేదు. రెండు రోజులుగా నేలవాలిన వరి పైరు నుంచి నీళ్లు పారుతుండటం రైతులను తీవ్ర వేదనకు గురి చేస్తుంది. మురసు తుఫాన్ ఉద్యానవన పంటలను, వాణిజ్య పంటలను సైతం దెబ్బతీసింది. ఇటీవల కాలంలో ప్రభుత్వం పామాయిల్ సా గును ప్రోత్సహించింది. మొక్క దశలో ఉన్న పామాయిల్ మొక్కలు మురసు దెబ్బ కు కకావికలమయ్యాయి. లేత పామాయిల్ తోటలు దెబ్బతిన్నాయి. పత్తి, అప రాలు, ఇతర పంటలకు నష్టం వాటిల్లింది. పంటలతో పాటు రోడ్లు దెబ్బతిన్నా యి. తెగిన చెరువులకు వెంటనే మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. పెద్దవాగు ప్రాజె క్టుకు సంబంధించి సరైన ఆలోచన లేకపోవడంతో కోట్లాది రూపాయల ప్రజా ధనం ప్రతి యేటా వరద పాలవుతుంది. రెండు రాష్ట్రాల పరిధిలో సుమారు 20 వేల ఎకరాలకు నీటిని అందించే ఈ ప్రాజెక్టుకు యేటా రెండు మూడు కోట్ల రూ పాయల నిధులు కేటాయించి పనులు చేపట్టడం భారీ వర్షాలకు కొట్టుకుపోవ డం జరుగుతుంది. ప్రభుత్వం మరోసారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉన్నది.

పరిహారం అందించాలి...

మురసు తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటలను ప్రత్యేక బృందాలతో వెంటనే అంచనా వేయించాలని రైతులు కోరుతున్నారు. జరిగిన నష్టానికి అనుగుణంగా పరిహారం ఇవ్వాలని, గతంలో పలుమార్లు ప్రకృతి కారణంగా నష్టపోయిన సందర్భంలో అంచనాలకే పరిమితమైందని ఈసారి అలా కాకుండా పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేయాలని, చెరువుల గండ్లు యుద్ధప్రాతిపదికన పూడ్చాలని కోరుతున్నారు.

అధికారుల పనితీరు భేష్...

మురసు తుఫాన్ కారణంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెంజిల్లాల అధికారులు అత్యంత జాగ్రత్తతో వ్యవహరించి ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారు. కొత్తగూడెం ఎస్‌పి రోహిత్ రాజ్, దమ్మపేట, అశ్వారావు పేట మండలాల్లో ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలతో చర్యలు చేపట్టారు. ఆ బృందాలే సత్తుపల్లి మండలం బేతుపల్లి వద్ద మత్స్యకారులను కాపాడబోయి ప్రమాదంలో చిక్కుకున్నాయి. మొత్తంగా అధికారుల పనితీరును రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి ప్రశంసించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌ను అలింగనం చేసుకుని ఆయన పనితీరును మెచ్చుకు న్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందా లను పరామర్శించి ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు.

శెభాష్ కలెక్టర్ గారు



(మొదటిపేజీ తరువాయి)

వారి ప్రాణాలను కాపాడేందుకు చర్యలు చేపట్టారు. మత్స్యకారులను కాపాడేందుకు వెళ్లిన ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందం 10 మంది సభ్యులతో వెళ్తుండగా రెండు పడవలు వరద తాకిడికి కొట్టుకుపోయి 10 మంది గల్లంతయ్యారు. ఈ పరిస్థితుల్లో కలెక్టర్ స్థానికుల సాయంతో గల్లంతైన వారి కోసం వెతుకులాట ప్రారంభించారు. మొత్తంగా ఖమ్మం కలెక్టర్ ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా క్షేత్రస్థాయిలో నిలబడి పని చేయ డంతో పలువురు ప్రశంసించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్ట ర్‌ను అలింగనం చేసుకుని శెభాష్ అంటూ మెచ్చుకున్నారు. కొత్తగూడెం ఎస్‌పి రోహిత్‌రాజ్, ఖమ్మం డిసిపి రామానుజం, ఖమ్మం జాయింట్ కలె క్టర్ శ్రీనివాస రెడ్డి తదితరులు క్షేత్రస్థాయిలో ఉండి పని చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం సమీక్షా సమయంలో అధికారుల పనితీ రును మెచ్చుకున్నారు. ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృంద సభ్యులను పరామర్శించి ఇందిరమ్మ ఇండ్లు ఇండ్లు లేని వారికి మంజూరు చేస్తా నని హామీ ఇచ్చారు. మొత్తం ఖమ్మం కలెక్టర్ పనితీరు ఇటు మంత్రుల అటు ప్రజల ప్రశంసలకు కారణమైంది.

మురసు బాధిత రైతులను ఆదుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ముఖ్యంగా చేతికి వచ్చిన వరి మురసు తుఫాన్‌తో వచ్చిన భారీ వర్షానికి నేలకొరిగిపోయిందని హేమంతరావు తెలిపారు. వరితో పాటు వాణిజ్య పంటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. మొత్తం మురసు బాధిత మండలాల్లో సమగ్ర సర్వే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గ్రామాల వారీగా పంట నష్టాన్ని అంచనా వేయాలని, తక్షణ పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఒక పక్క ఎలి నినో ప్రభావంతో వర్షాలు లేక రైతులు అనేక కష్ట నష్టాలకొర్చి ఈ ఏడాది పంటలను సాగు చేశా రని కానీ చేతికి వచ్చే సమయంలో మురసు తుఫాన్ నోటికాడ ముద్ద తీసేసిన చందంగా దెబ్బతీ సిందన్నారు. రైతాంగం మరో రెండేళ్ల కోలుకోలేనివిధంగా దెబ్బతిన్నారని ఆయన తెలిపారు. వరికి ఎకరానికి రూ. 30వేలు, వాణిజ్య పంటలకు రూ. 50వేల చొప్పున పరిహారం ఇవ్వాల న్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన పేదలకు తక్షణ పరిహారం అందించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంతటి విపత్తు సమయంలో ప్రభుత్వం ఉదాసీన వైఖరి సరికాదని తక్షణం పరిహారాన్ని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

కన్నీళ్లు మిగిల్చిన మురసు తుఫాన్

- పలు చెరువులు గండ్లు, కోట్ల నష్టం



ప్రజాపక్షం/ అశ్వారావుపేట ః అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో మురసు తుఫాన్ రైతు లకు కన్నీళ్లు మిగిల్చింది. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల కుంట కింద, చెరువుల కింద కొద్ది మొత్తంలో సాగు చేసుకున్న వరి పంటల రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. దీంతో వందల ఎకరాల వరి పంట పూర్తిగా నేలమట్ట మైంది. నీరు పంట పొలాలపై నుండి వెళ్లటం వలన పూర్తిగా నష్టం వాటిల్లింది. దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో చెరువులు, కుంటలు తెగిపోవడం కాలువలకు గండ్లు పడటం వలన సుమారు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. అచ్చుతాపురం సమీపంలోని చెరువులు, మధ్యతరహా ప్రాజెక్టు అయిన అంకమ్మ చెరువు, దొంతి కుంట చెరువులకు గండ్లు పడటంతో ఆయకట్టు రైతుల పంట పొలాలు పూర్తిగా కొట్టుకుపోయాయి. రెండు మండలాల్లో వరదల వల్ల విద్యుత్ స్తంభాలు పడిపోవడం విరిగిపోవడం, చెరువు కింద ఉన్న ట్రాన్స్‌ఫార్మ ర్లలోకి నీరు వెళ్లటం వల్ల విద్యుత్‌శాఖకు కూడా తీవ్రం నష్టం వాటి ల్లింది. ఈ ప్రాంతంలో కురిసిన అతి భారీ వర్షాలతో ఏర్పడిన అతివృష్టి అనావృష్టిగా మారింది. ముఖ్యంగా పత్తి పంటలు, పొగాకు తదితర అప రాలకు చెందిన పంటలు సైతం నష్టం వాటిల్లింది. అంతేకాకుండా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న గృహ నివాసాల్లోకి నీళ్లు చేరడంతో గృహోపక రణాలు, పంట సామాగ్రి తదితర పనిముట్లు పూర్తిగా నీళ్లలో మునిగిపో వడంతో నష్టం జరిగింది. కేసప్పగూడెం సమీపంలోని సుమారు 30 ఎక రాల్లో చేపల చెరువులు పూర్తిగా కొట్టుకుపోయాయి. ఈ రెండు రోజు లుగా జనజీవనాన్నే స్తంభింపచేసిన మురసు తుఫాన్ దాటికి తీవ్రంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రోడ్లు, పంట కాలువలు, చెరువుల కింద పంటలకు పూర్తిగా నష్టం జరిగాయి. దొంతుకుంట చెరువుకు అధికా రులే గండి పెట్టారని కింద ఉన్న పంట పొలాల రైతులు ఆరోపిస్తు న్నారు. కొందరి రైతుల కారణంగా తమ పంట పొలాలు పూర్తిగా కొట్టు పోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమ గ్రంగా విచారణ జరిపి నష్టపోయిన పంటలకు, ఇళ్లు కోల్పోయిన వారిని తగిన నష్టపరిహారం చెల్లించాలని బాధితులు వేడుకుంటున్నారు.

సత్వరం నివేదికలు తయారు చేయండి

(మొదటిపేజీ తరువాయి)

గురువారం కొత్తగూడెంలో ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ అంకిత్‌తో కలిసి వివిధ శాఖల అధి కారులతో సమీక్షించారు. రానున్న వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు కార్యాచ రణ రూపొందించాలని ఆయన సూచించారు. ఎలినినో కారణంగా తీవ్ర కరువు పరిస్థితులు నెల కొన్న నేపథ్యంలో విబిజి రాంజీ పథకం క్రింద శాశ్వత ప్రయోజనాలు సమకూర్చేపనులను చేప ట్టాలన్నారు. చెరువు, పంటల కాలువల పూడికతీత, చెరువు కట్టల పటిష్టత, గ్రామీణ రహదా రులు, అంగన్‌వాడీ భవనాలు, తరగతి గదుల నిర్మాణం చేపడితే భవిష్యత్తులో ప్రయోజనం చేకూరుతుందన్నారు. పంచాయతీరాజ్ , ఆర్‌అండ్‌బి, ఇరిగేషన్‌కు సంబంధించిన పనులను కూడా విబిజి రాంజీ పథకం ద్వారా చేపట్టాలన్నారు. తక్షణం పనులను ప్రతిపాదించి ఆమోదిం పజేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయా లన్నారు. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను పునరుద్ధరించాలన్నారు. 56 ప్రాంతాలలో దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, ఇతర నిర్మాణాల పునరుద్ధరణకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ అంకిత్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బేతుపల్లి చెరువు బాధితులకు సంద్ర పరామర్శ



ప్రజాపక్షం/సత్తుపల్లిః మండల పరిధిలోని బేతుపల్లి పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లి వరద ఉధృతిలో చిక్కుకున్న మత్స్యకారులు, వారిని రక్షించేందుకు వెళ్లిన ఎస్‌డీఆర్‌ఎఫ్, ఫైర్ సిబ్బందిని మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య గురువారం పరామర్శించారు. సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ప్రాణాలకు తెగించి సహాయక చర్యల్లో పాల్గొన్న సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సమన్వయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, అద్దంకి అనిల్, గుండ్ర రఘు, పర్వతనేని వేణు తదితరులు ఉన్నారు.

ఐక్యతతోనే హక్కుల సాధన

-బిసి హక్కుల సాధన సమితి మహాసభలో దండి

ప్రజాపక్షం/ ఖమ్మం : ఐక్యతతోనే హక్కులను సాధించగలుగుతామని బిసి హక్కుల సాధనకు ఐక్యం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. జనాభాకనుగుణంగా రిజర్వేషన్లను దక్కించుకోవాలని ఆయన కోరారు. బిసి హక్కుల సాధన సమితి ఖమ్మం నగర మహాసభ గురువారం సిపిఐ వన్‌టౌన్ కార్యాలయంలో జరిగింది. పీట్ల కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో దండి సురేష్ మాట్లాడుతూ సంపదను సృష్టించే శ్రమజీవులకు సంపదలో రాజకీయ పాలనలో సరైన వాటా దక్కడం లేదన్నారు. అనైక్యతతో ఉండడం వల్లే కొన్ని శక్తులు విభజిస్తూ పాలిస్తున్నాయన్నారు. పాలకులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని సురేష్ ఆరోపించారు. ఒక పక్క కరువు, మరో పక్క అతివృష్టి అతలాకుతలం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం స్థానిక పరిస్థితులకు అనుగుణంగా చర్యలు చేపట్టడంలో విఫలమైందని సురేష్ ఆరోపించారు. పోరాటం లేకుండా ఏ హక్కులు సాధించబడలేదని నిరంతర పోరాటాల ద్వారానే రిజర్వేషన్లు, హక్కులు సాధించబడతాయన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా వెనుకబడిన తరగతులు సైతం ఉద్యమాన్ని చేపట్టాలని, చైతన్యవంతమైన ఆలోచనలు చేయాలని ఆయన సూచించారు. ఈ మహాసభలో నగర గౌరవ అధ్యక్షునిగా పీట్ల



కృష్ణమూర్తి, అధ్యక్షులుగా సిద్ది శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా బొర్రా వీరబాబు తో పాటు 17 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేకల శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వరరావు, సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, నాయకులు తోట రామాంజనేయులు, పగడాల మల్లేష్, ఏనుగు గాంధీ, వై. సాంబశివారెడ్డి, వరదా నర్సింహారావు, గాదె లక్ష్మి నారాయణ, జ్వాలా నర్సింహారావు, నాన బాల రామకృష్ణ, మనోజ్, మాడుగుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చెరువులకు, కుంటలకు జలకళ

ప్రజాపక్షం/కల్లూరుః మురసు తుఫానుతో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షానికి గాను కల్లూరు నీటి పారుదల సర్కిల్ పరిధిలోని పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు, చింతకాని, ముదిగొండ, బోనకల్, మధిర, ఎర్రుపాలెం ,కల్లూరు, తల్లాడ మండలాలకు చెందిన 514 చెరువులు కుంటలకు గాను 137 చెరువులలో అలుగులు పారుతుండగా, 179 చెరువులు కుంటలు 75% నిండినట్లు, మిగతావి 50% నిండినట్లు కల్లూరు ఎస్ ఈ శ్రీకాంత్ తెలిపారు. నీటి ప్రవాహాన్ని చూస్తూ అలుగులు వాగులు వద్దకు ప్రజలుచేరి ఆహ్లాదాన్ని ఆసక్తిగా ఆనందంగా చూస్తున్నారు. వర్షా భావ పరిస్థితుల్లో చెరువులు నీటి శాతం తక్కువగా ఉన్న తుఫాను వల్ల చెరువులు కుంటలు నిండుకుండల ఉండడంతో స్థానికుల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంకను ఎగువ ప్రాంతం నుంచి చెరువులు కుంటల్లోకి నీరు చేరుతుండటంతో పూర్తిస్థాయిలో నిండి అలుగులు వాగులు, చెరువులు, కుంటలు ప్రవహిస్తూనే ఉన్నాయి. మండల పరిధిలోని పెద్ద చెరువు లైన పోచవరం, లోకవరం,



కొర్లగూడెం, కల్లూరు తోపాటు తదితర చెరువులన్నీ నీటిమట్టం పూర్తిస్థాయిలో నిండి ఉంది. అదేవిధంగా మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు లంక సాగర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు బేతుపల్లి, జాలిముడి కట్టలేరు ,ఈ ప్రాజెక్టులు నిండిపొంగి ప్రవహిస్తున్నట్లు కల్లూరుఎస్ ఈ తెలిపారు.

జిపి కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

ప్రజాపక్షం/కల్లూరుః గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనం 26,000 చెల్లించాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం. రాంబాబు మాట్లాడుతూ 17 నవంబర్ 2023లో ప్రకటించిన మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని, ప్రతి గ్రేడుకు అదనంగా 2000 పెంచాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, విధి నిర్వహణలో మరణించి న కార్మికులకు నష్టపరిహారం 10 లక్షలు చెల్లించాలని, 2025 జనాభా లెక్కల ప్రకారం కొత్త సిబ్బందిని నియమించాలని అంత్యక్రియలకు 30,000 ట్రాక్టర్ నడిపే వారికి లైసెన్సులు శిక్షణ ఇప్పించాలని రాజకీయ వేధింపులు ఆపాలని తీసివేసిన సిబ్బందిని తీసుకోవాలని కోరుతూ ఎంపీడీవో చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజే



శారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జానుపాటి మల్లేష్, కార్మికులునామ నాగ శేషు, శరత్ కుమార్, కంచపోగు నరసింహ,వెంకటేశ్వర్లు నరసింహారావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే రాగమయి, చైర్మన్ రిహానా

-ఆపద వేళ ప్రజల వద్దకు చేరుకుని సహాయక చర్యలు
-మున్సిపల్ సిబ్బంది సేవలకు అభినందనలు





ప్రజాపక్షం/సత్తుపల్లిః సత్తుపల్లి పట్టణ శివారులోని కేసీఆర్ కాలనీని వరద ముంచెత్తిన విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మున్సిపల్ చైర్మన్ రిహానా కమల్ పాషా, మున్సిపల్ అధికారుల సేవలు అభినందనీయమని స్థానికులు ప్రశంసిస్తున్నారు. వరద ఉధృతి కారణంగా ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో స్పందించిన చైర్మన్ రిహానా కమల్ పాషా మున్సిపల్ సిబ్బందిని, ట్రాక్టర్లను రంగంలోకి దించి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టారు. మరోవైపు



ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి బాధితుల పరిస్థితిపై దృష్టి సారించి అవసరమైన సహాయక చర్యలకు ప్రాధాన్యత కల్పించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితుల్లో ప్రజలకు భరోసా కల్పిస్తూ మున్సిపల్ సిబ్బంది అందించిన సేవలు మరువలేనివని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఆపద సమయంలో ప్రజల పక్షాన నిలిచి స్పందించిన ప్రజాప్రతినిధులు, మున్సిపల్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అదే సమయంలో భవిష్యత్తులో ఇలాంటి వరద ముప్పు పునరావృతం కాకుండా శాశ్వత వరద నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఫుట్‌పాత్ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో చేపడుతున్న ఫుట్‌పాత్ నిర్మాణ పనులను కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు. గురువారం ఖమ్మం నగరంలోని ఎస్‌ఆర్‌అండ్‌బిజిఎన్‌ఆర్ కళాశాల సమీపంలో, ఎన్‌టిఆర్ సర్కిల్ నుంచి వివిసి సర్కిల్ వరకు, ఐటి హబ్ ప్రాంతాలలో జరుగుతున్న ఫుట్‌పాత్ నిర్మాణ పనులను కమిషనర్ అభిషేక్ అగస్త్య



క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫుట్‌పాత్‌లు ప్రజలకు సౌకర్యవంతంగా, సురక్షితంగా ఉండేలా చూడాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఫుట్‌పాత్‌లపై పడిన వర్షపు నీరు, రోడ్లపై ప్రవహించే నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీలలోకి వెళ్లేలా ఏర్పాటు చేయాలన్నారు. ఫుట్‌పాత్‌ల వెంబడి మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. ఫుట్‌పాత్‌పై పెట్టిన బండ్లు, బోర్డులు, ఇతర సామగ్రిని తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

వైరా రోడ్డులో ఆక్రమణలు తొలగింపు





ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : రహదారులు, ఫుట్‌పాత్‌లు ఆక్రమించి ఏర్పాటు చేసిన నిర్మాణాలు, ఇతర అడ్డంకులను ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో తొలగించారు. గురువారం నగరంలోని వైరా రోడ్డులోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నుంచి పాత బస్టాండ్ వరకు ఆక్రమణలు తొలగించారు. రోడ్లు, ఫుట్‌పాత్‌లు ఆక్రమించి ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలు, ఇనుప గ్రీల్స్, బోర్డులు, ఇతర అడ్డంకులను డిఆర్ఎఫ్, పారిశుధ్య సిబ్బంది తొలగించారు. ప్రజలకు, పాదాచారుల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ సమస్యలు తగ్గించేందుకు రహదారులు, ఫుట్‌పాత్‌ల పై ఉన్న ఆక్రమణల తొలగింపుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. పోలీస్ శాఖ అధికారుల సమన్వయంతో సిబ్బంది తొలగింపు చేపట్టారు. ప్రధాన రహదారులను ఆక్రమించకుండా వ్యాపారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

ప్రజాపక్షం/చింతకాని ः ప్రొద్దుటూరు మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ తుడుం కృష్ణయ్య గురువారం స్కూల్ యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని పాఠశాలకు , గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంట్యాల పుల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యుడు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రజియా, వార్డు సభ్యులు జాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాపక్షం/చింతకాని ः జగన్నాధపురం గ్రామంలో శుక్రవారం వాసన్ ఐకేర్ ఖమ్మం వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ తాళ్ళూరి స్వప్న గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

ప్రజాపక్షం/పెనుబల్లిః గత రెండు రోజులుగా మండలంలో మురసు తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాల వలన మండలంలో వరి సాగు సుమారు 5000 ఎకరాలు, పత్తి 500 ఎకరాలు, మిర్చి 600 ఎకరాలు నష్టం వాటిలినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనాలో తేలింది. అందులో భాగంగా గురువారం జిల్లా



వ్యవసాయ శాఖ అధికారి దినసరి పుల్లయ్య, మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవీఎస్ ప్రసాద్ రాజు మండలంలోని కుప్పెనకుంట్ల, లింగగూడెం, కారాయిగూడెం గ్రామాలలో నష్టపోయిన వరి పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వ్యవసాయ అధికారి రైతులకు పలు సూచనలు చేశారు. వరిమళ్ళలో నీరు నిలవ ఉంటే నీటిని బయటకు పంపే విధంగా తగు చర్యలు చేపట్టాలని వారి మొలకెత్తకుండా ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలని రైతులకు సూచించారు. అధైర్య పడవద్దు అని, ప్రభుత్వానికి రైతులకు జరిగిన నష్టాన్ని నివేదిక రూపంలో పంపుతామని జిల్లా వ్యవసాయ అధికారి ధనసిరి పుల్లయ్య తెలిపారు

వరద బాధిత కుటుంబాలకు సంద్ర పరామర్శ


ప్రజాపక్షం/సత్తుపల్లిః మురసు తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు సత్తుపల్లి పట్టణంలోని కేసీఆర్ కాలనీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలోకి వరద నీరు చేరి కింది అంతస్తుల్లో నివసిస్తున్న 32 మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య కాలనీని సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్, కౌన్సిలర్ మహేంద్ర భాష, బెల్లం కొండ రాము, టిఆర్ఎస్ నాయకులు నడ్డి ఆనందరావు,అజార్, చంటి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా



ప్రజాపక్షం/సుజాతనగర్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ముసురు తుఫాన్ ప్రభావంతో కురిసిన అకాల వర్షాలు రైతుల ఆశలపై నీళ్లు చల్లాయి. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన అన్నదాతకు ప్రకృతి కన్నీళ్లు మిగిల్చింది. ఒకవైపు ఎలొనినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తుండగా, మరోవైపు ముసురు తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. రైతులు ఒక్కో ఎకరానికి సుమారు రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేశారని, పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షాలు వారి ఆశలను ఆవిరి చేశాయని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంట నీట మునిగి ధాన్యానికి మొలకలు వస్తుండగా, పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలు సైతం తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. సుజాతనగర్ మండలంలో రైతులు లక్షలాది రూపాయల మేర నష్టపోయారని పేర్కొన్నారు. గురువారం సుజాతనగర్ సీపీఐ మండల పార్టీ ఆధ్వర్యంలో మేయర్ మూడు గణేష్‌తో కలిసి సుజాతనగర్ పరిధిలోని నీట మునిగిన పంట పొలాలను ఎస్కే సాబీర్ పాషా పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కష్టం దేశానికి అన్నం పెడుతుందని, అలాంటి అన్నదాత ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతే ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. రైతులు అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులు నీటిపాలయ్యాయని, పంట చేతికి రాకపోవడంతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియని దుస్థితిలో రైతులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి ఎకరాలో జరిగిన పంట నష్టాన్ని పారదర్శకంగా అంచనా వేయాలని, నీట మునిగిన పంటలను పరిశీలించి అర్హులైన ప్రతి రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎకరాకు పెట్టిన పెట్టుబడి, జరిగిన పంట నష్టాన్ని పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తగిన నష్టపరిహారం ప్రకటించి రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, మేయర్ మూడు గణేష్, సీపీఐ సుజాతనగర్ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీను, భూక్య దశ్రు, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి ధర్మారావు, దండు నాగేశ్వరరావు భూక్య శ్రీను, ధర్మ ఓకే సాయి ప్రతాప్ సింగ్ హరిబాబు సీపీఐ నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

తుఫాన్ బాధిత రైతులను ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు



ప్రజాపక్షం/జూలూరుపాడు: ముసురు తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వరి, పత్తి, ఇతర సాగు పంటలు తీవ్రంగా నష్టం జరిగిందని గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ చేతికొచ్చిన పంటలు వర్షాల కారణంగా నీట మునిగి, నేలకొరిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ అధికారులతో పంట నష్టం పై సమగ్ర సర్వే నిర్వహించి, నష్టాన్ని అంచనా వేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పంటలు దెబ్బతిన్న ప్రతి రైతును గుర్తించి, నష్టపరిహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పెట్టుబడుల భారం, సాగు ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ప్రకృతి వైపరీత్యం మరింత నష్టాన్ని మిగిల్చిందని పేర్కొన్నారు. రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టి, వారికి అండగా నిలవాలని డిమాండ్ చేశారు పత్తి పంటకు నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 30 వేలు మొక్కజొన్న మిర్చి వరి పంటలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాస రోశయ్య, పోనే కంటి వెంకటేశ్వర్లు వలమల్ల సామేలు తూము కోటయ్య, దుద్దుకూరు శ్రీను చీమకుర్తి సంతోష్ మదే బోయిన నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బురదమయంగా అంగన్వాడీ కేంద్రం

-నరకయాతన పడుతున్న చిన్నారులు



ప్రజాపక్షం/ములకలపల్లి: ముసురు తుపాను ప్రభావంతో మాదారం అంగన్వాడీ అద్దె భవనం పరిసరాలు బురదమయమై చిన్నారులు కేంద్రానికి వెళ్లలేని దుస్థితి నెలకొందని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్లు, చిన్నారులతో కలిసి కేంద్రం ఎదుట నిరసన తెలిపారు. ఏళ్లుగా సొంత భవనాలు లేకుండా రెండు అంగన్వాడీ కేంద్రాలను ఒకే చోట నిర్వహిస్తున్నారని, అద్దె భవనంలో మరుగుదొడ్లు సహా కనీస సౌకర్యాలు లేక చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని రవికుమార్ తెలిపారు. బురద కారణంగా కొందరు చిన్నారులు కేంద్రానికి రాకుండానే వెనుదిరుగుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే రెండు నూతన అంగన్వాడీ భవనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు చనగాని వినోద్, పసుల సూర్య, ముదిగొండ రవి, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

జలసిరి కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి



ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మండలం,సమితి సింగారం పంచాయతీ పరిధిలో విస్తృతంగా పర్యటించి ఎలి నినో ప్రభావం పై అవగాహన మరియు జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ఇంకుడు గుంతల నిర్మాణం పై సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు ఎస్కే రహీం పాషా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎలినినో ప్రభావం వల్ల వాతావరణంలో అనేక రకమైన మార్పులు సంభవించి భూగర్భ జలాలు అంతరించిపోయే అవకాశం ఉన్నందున సమితి సింగారం పంచాయతీ పరిధిలో ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున జలసిరి కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంత నిర్మాణం ఒక బాధ్యతగా తీసుకొని నిర్మించుకోవాలన్నారు. అలాగే సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో విబి రాంజీ గ్రామీణ ఉపాధి పుస్తకాలకు దరఖాస్తు చేసుకున్న వెమ్మటే ఉపాధి పుస్తకాలను మరియు ఉపాధి పని అవకాశం కల్పించడం పడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జక్కుల అశోక్ కుమార్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు కాంగ్రెస్ విస్తృత ప్రచారం



ప్రజాపక్షం/బూర్గంపాడు: వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు నవంబర్ 6లోపు ఫామ్ 18 ద్వారా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో ఓటరుగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి బట్టా విజయ్‌గాంధీలు సూచించారు. గురువారం వారి నేతృత్వంలో వేపలగడ్డ గ్రామ పంచాయితీ పరిధిలోని పోలవరం గ్రామంలో పట్టభద్రులను కలిసి నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బొల్లి నిరోష, బీఎల్‌ఏ కుంజా ప్రవీణ్ కుమార్, పర్స రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పినపాక పట్టినగర్ సర్పంచ్ బానోత్ పద్మ, గ్రామ నాయకులు రెంటాల జగదీష్‌బాబు, తలారి ప్రసాద్, గుండమల్ల సికిందర్, కొప్పుల ప్రసాద్ ఇంటింటికీ తిరిగి పట్టభద్రులను ఓటరు నమోదుకు ప్రోత్సహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవాలంటే ఓటరు జాబితాలో పేరు ఉండాలని సూచించారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి



ప్రజాపక్షం/బూర్గంపాడు: ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల్లో అర్హులైన పట్టభద్రులందరికీ ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో బూర్గంపాడు మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఓటరు నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా గురువారం పలువురు పట్టభద్రుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈకార్యక్రమంలో ఎంఎల్సీ పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక టౌన్ అధ్యక్షుడు కొసకంచి శ్రీనివాసరావు, యూత్ ప్రెసిడెంట్ సోము లక్ష్మీ చైతన్యరెడ్డి, వార్డు మెంబర్ తిరుపతి ఎసోబు, మూడ్ మణికంఠ, బానోత్ శ్రీను, చుట్టు ఆంజనేయులు, పంగి సురేష్, గుగులోత్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పంటల సంరక్షణకు తక్షణ చర్యలు



ప్రజాపక్షం/బూర్గంపాడు: ముసురు తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను కాపాడుకునేందుకు రైతులు తక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని ఏడీఏ తాతారావు సూచించారు. గురువారం మండలంలో పలు గ్రామాల్లో దెబ్బతిన్న వరి పంటలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పొలాల్లో నిలిచిన నీటిని వెంటనే బయలకు పంపించాలని సూచించారు. తడిసిన వరి కంకుల్లో ధాన్యం మొలకెత్తే ప్రమాదం ఉన్నచోట ఒక ట్యాంకు నీటికి 100 గ్రాముల ఉప్పు కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. చేలల్లో నీరు నిల్వ ఉంచకుండా పారుదల ఏర్పాటు చేసుకోవాలని, అధిక తేమతో తెగుళ్లు వ్యాపించకుండా పంటలను పరిశీలిస్తే వ్యవసాయ అధికారుల సలహా మేరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టపోయిన రైతుల చేను వద్దకు నేరుగా ఏఈవోలు వచ్చి పరిశీలించి పంట నష్టాన్ని నమోదు చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ శంకర్, ఏఈవో నాగవైష్ణవి, రైతులు బిజ్జం వెంకట్రామిరెడ్డి, గంగుల చంద్రశేఖర్‌రెడ్డి, బొబ్బల తిరుపతిరెడ్డి, కామిరెడ్డి నాగిరెడ్డి, దనుగూరి నాగేశ్వరరావు, బోరెం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయసాధనకు పోరాడాలి



ప్రజాపక్షం/కారేపల్లి: అమరవీరుల ఆశయసాధన కోసం ప్రజా పోరాటాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి వై ప్రకాష్ పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 1 నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న అమరవీరుల వర్ధంతి సంతాప సభల్లో భాగంగా పేరుపల్లి గ్రామంలో పెద్దబోయిన వెంకన్న స్థూపంపై జెండా ఎగురవేసి నివాళులర్పించారు. అమరులైన బిక్కుమియా, హనుమంతరావు, బోళ్ల లింగన్న, పానుగంటి లక్ష్మారెడ్డి, ముల్కం చంద్రయ్య, కొప్పుల గురుస్వామి, దినసరి సమ్మన్న, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కోరం పొట్టయ్య, సంఘ రాములు, తదితరులకు జోహార్లు అర్పించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కంచర్ల శ్రీనివాసరెడ్డి, అలం గురవయ్య, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై జానకి, సుగుణ, చంద్రయ్య, వెంకన్న, సంపత్, కిషన్, రాందాస్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అదనపు జిల్లా న్యాయమూర్తిగా రాంప్రసాదరావు

ప్రజాపక్షం/చుంచుపల్లి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా డి.రాంప్రసాదరావు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కొత్తగూడెంలో ఇప్పటివరకు మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా వ్యవహరించిన ఎస్.సరిత హైదరాబాద్ బదిలీపై వెళ్లారు. డి.రాంప్రసాదరావు 2023 ఫిబ్రవరిలో అదనపు జిలాల న్యాయమూర్తిగా మొదటగా ఖమ్మంలో నియమితులై మూడు సంవత్సరాలు కొనసాగారు. అనంతరం హైదరాబాదులోని కూకట్‌పల్లి కోర్టులో అదనపు జిల్లా జడ్జిగా ఆరు నెలలు కొనసాగారు. కూకట్‌పల్లి నుండి బదిలీపై కొత్తగూడెంలో నియమితులయ్యారు. అలాగే కొత్తగూడెంలో రెండవ అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్‌గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న మేజిస్ట్రేట్ బి.రవికుమార్, కొత్తగూడెం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జిగా గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.

ఉత్కంఠకు తెర

-ప్రాణాలకు తెగించి రక్షణ చర్యలు
-ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సాహసానికి సెల్యూట్
-ప్రమాద సమయంలో ప్రజల మధ్య ఎమ్మెల్యే మట్టా రాగమయి
-మంత్రుల పరామర్శల్లో సమన్వయ లోపంపై చర్చ







ప్రజాపక్షం/సత్తుపల్లిః ఓ వైపు ఉప్పొంగిన వరద.. మరోవైపు కమ్ముకున్న చిమ్మచీకటి.. మృత్యువుతో పోరాడుతూ ప్రాణాలు కాపాడుకోవాల్సిన పరిస్థితి! బేతుపల్లి చెరువులో మత్స్యకారులను రక్షించేందుకు వెళ్లిన ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందినే వరద ముంచెత్తడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. బోటు బోల్తాపడి గల్లంతైన సిబ్బంది, మత్స్యకారులు రాత్రంతా చెట్ల కొమ్మలను పట్టుకొని ప్రాణాలు నిలబెట్టుకున్నారు. గురువారం ఉదయం అందరూ క్షేమంగా బయటపడటంతో పెను విషాదం తప్పి అధికారులు, కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనలో ప్రాణాలకు తెగించి సహాయక చర్యలు చేపట్టిన ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది సాహసం అభినందనీయం. మరోవైపు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ రాత్రంతా క్షేత్రస్థాయిలో ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించడం, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకోవడం ఈ విపత్కర సమయంలో ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రుల పర్యటనలతో కొత్త చర్చ!ప్రజలు వరద భయంతో వణుకుతున్న వేళ, అధికారులు రాత్రంతా సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్న సమయంలో గంటల వ్యవధిలోనే ఇద్దరు మంత్రులు వేర్వేరుగా పరామర్శలకు రావడం చర్చనీయాంశమైంది. ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందిని అభినందించడం, బాధితులను పరామర్శించడం స్వాగతించదగినదే. కానీ విపత్తు సమయంలో మంత్రుల మధ్య సమన్వయం ఎక్కడ...? ఒకే ఘటనపై ఉమ్మడిగా స్పందించలేని పరిస్థితి ఎందుకు...? అధికారులపై అదనపు పర్యటనల భారం మోపడం కంటే సహాయక చర్యలకు అవసరమైన వనరులు, భరోసా కల్పించడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం లేదా..? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. విపత్తు వేళ నాయకత్వం అంటే పరామర్శల కోసం పోటీపడటం కాదని. ప్రజలకు అండగా నిలవడం, అధికారులకు దిశానిర్దేశం చేయడం, బాధితులకు భరోసా కల్పించడం. రాజకీయ ప్రాధాన్యతల కంటే ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని పాలకులు గుర్తించాలి. ఈ ఘటన మరోసారి హెచ్చరిస్తోంది.. వరదలు వచ్చినప్పుడు హడావుడి కాదు, ముందస్తు ప్రణాళిక అవసరం. బేతుపల్లి చెరువు పరిసరాల్లో వరద నిర్వహణ, ప్రమాద హెచ్చరికలు, మత్స్యకారుల భద్రతపై శాశ్వత చర్యలు తీసుకోవాలి. ప్రాణాలను పణంగా పెట్టిన సిబ్బంది సేవలను అభినందించడంతో పాటు ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రభుత్వం బాధ్యతబాధ్యత తీసుకోవాలి.

రూ 8.06 లక్షలకు కారేపల్లి సంత వేలం

-గతేడాదితో పోలిస్తే రూ 1.43లక్షలు పెరిగిన ఆదాయం



ప్రజాపక్షం/కారేపల్లి: కారేపల్లిలోని శ్రీవేంకటేశ్వర స్వామి సంత వేలం ఈ ఏడాది రూ 8.06లక్షలకు ఖరారైంది. గతేడాది రూ 6.63లక్షలు పలకగా, ఈసారి రూ 1.43లక్షలు(21.06శాతం)అదనంగా ఆదాయం సమకూరింది. నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లికి చెందిన దూదిమెట్ల వెంకటేశ్వర్లు వేలంలో సంతను దక్కించుకున్నారు. దేవాదాయశాఖ ఖమ్మం డివిజన్ పరిశీలకురాలు ఆర్ సమత సమక్షంలో గురువారం నిర్వహించిన వేలంలో ఆరుగురు పాటదారులు రూ 50వేల చొప్పున డిపాజిట్ చేసి పాల్గొన్నారు. రూ 6లక్షల నుంచి ప్రారంభమైన పాటను రూ 5వేల చొప్పున పెంచుతూ చివరకు రూ 8.06లక్షలకు ఖరారు చేశారు. సంతలో సమస్యలపై పాటదారులు అధికారుల దృష్టికి తీసుకురాగా, చుట్టూ ఫెన్సింగ్, కందకం ఏర్పాటు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మేదరి వీర ప్రతాప్, ఆలయ ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు, మేనేజర్ మూడు మోహన్ చౌహాన్, జీపీ కార్యదర్శి జీ నేహ్రూ, వార్డు సభ్యులు ఎస్‌కే సర్దార్, తాళ్లూరి విజయ్, అర్చకుడు డీ వినయ్ శర్మ, గ్రామ పెద్దలు ఎం నర్సింహా, వాసిరెడ్డి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

-డిసెంబర్ 2వరకు దరఖాస్తులు, జనవరి 31న ప్రవేశ పరీక్ష



ప్రజాపక్షం/బూర్గంపాడు: ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్‌లో 2027,28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలైనట్లు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బీఎన్‌ఆర్ తెలిపారు. నవంబర్ 3 నుంచి డిసెంబర్ 2 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారని, జనవరి 31న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సైనిక్ స్కూల్స్‌లో క్రమశిక్షణ, దేశ భక్తి, నాయకత్వ లక్షణాలతో కూడిన నాణ్యమైన విద్య లభిస్తుందని, తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రవేశ పరీక్ష వివరాలు, శిక్షణ కోసం సారపాకలోని బ్రిలియంట్ సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్‌ను సంప్రదించాలని తెలిపారు. వివరాలకు 9866283566,8142652005 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



ప్రజాపక్షం/పాల్వంచ : మురుసు తుఫానుతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్ రావు అన్నారు. మండల పరిధి దంతెలబోర ఉమ్మడి గ్రామ పంచాయితీలో తుఫానుతో ప్రభావంతో దెబ్బతిన్న వరి పొలాలను పార్టీ శ్రేణులతో కలిసి క్షేత్ర స్థాయిలో గురువారం పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పంట చేతికొచ్చిన సమయంలో కురిసిన వర్షానికి పంట నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దంతెలబోర ఎస్‌సీ కాలనీ పంచాయితీలో ఎర్ర చెరువు అలుగుబోసిన వరద నీరు వరిపొలాలపై పారి వరిపంట పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టం అంచనా వేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. వరి పంటకు ఎకరానికి 30 వేయిలు, పత్తి, మిర్చి పంటలకు 50 వేయిల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఇట్టి వెంకటరావు, తమ్మళ్ళ వెంకటేశ్వరరావు, తాళ్ళ వెంకటేశ్వర్లు, రాంబాబు, పండగ నారాయణ, బర్ల నాగయ్య, పొందు రోశయ్య, కంటె నరసయ్య, క్రిష్ణ అర్జున్, నిమ్మల నరి, సందూరి చిన్న తిరుపతి, బర్ల బాబు, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



ప్రజాపక్షం/మణుగూరుః గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సీ (ఎమ్మెల్సీ) ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ తప్పని సరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని బిఆర్ ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపునిచ్చారు. గురువారం మణుగూరులోని బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిల్లో ఉన్న అర్హులైన గ్రాడ్యుయేట్లను గుర్తించి, వారి చేత ఓటర్ నమోదు (ఫారం18 ద్వారా) చేయించే బాధ్యతను బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. ఓటు హక్కు నమోదుకు సంబంధించి అవసరమైన ధృవీకరణ పత్రాలు (డిగ్రీ సర్టిఫికేట్ మొదలైనవి) సిద్ధం చేసుకుని సకాలంలో దరఖాస్తు చేసుకునేలా గ్రాడ్యుయేట్లకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

ఐదు గంటల పోరు.. చివరకు ప్రభుత్వ స్థలం స్వాధీనం



-స్థలం మాదంటే మాదంటూ వాగ్వాదం..
అధికారుల నిర్ణయంతో వివాదానికి ముగింపు

ప్రజాపక్షం/నేలకొండపల్లి : ప్రభుత్వ స్థలంపై నెలకొన్న వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. స్థలం తమదంటే తమదంటూ చర్చి నిర్వాహకులు పట్టుబట్టడంతో అధికారులకు, నిర్వాహకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దాదాపు ఐదు గంటల పాటు ఉత్కంఠభరితంగా సాగిన పరిణామాల అనంతరం అధికారులు ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుని గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి కేటాయించారు. మండలం లోని ఆజయ్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వానికి చెందిన స్థలాన్ని పక్కనే ఉన్న చర్చి నిర్వాహకులు ఆక్రమించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై గతంలో పలు మార్లు పంచాయతీ అధికారులు సూచించినా ఫలితం లేకుండా పోయింది. కాగా, ప్రభుత్వం నుంచి గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి సదరు స్థలాన్ని కేటాయించడంతో వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. స్థలం తమదేనంటూ చర్చి నిర్వాహకులు భవన నిర్మాణానికి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో గురువారం తహసీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీవో ఎం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి ఎం.శ్రీనివాసరావు, ఎస్సై పి.శ్రీనివాసరెడ్డి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రభుత్వ స్థలంలో గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి చర్యలు చేపట్టేందుకు అధికారులు ప్రయత్నించగా, చర్చి నిర్వాహకులు అడ్డుకుని తమ వాదనను వినిపించారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు నిర్వాహకులతో పలుమార్లు చర్చలు జరిపారు. అయినప్పటికీ వివాదం వెంటనే కొలిక్కి రాకపోవడంతో దాదాపు ఐదు గంటల పాటు ఉత్కంఠ కొనసాగింది. చివరకు అధికారులు తమ నిర్ణయం ప్రకారం సదరు స్థలాన్ని గ్రామ సమాఖ్య భవనానికి కేటాయించినట్లు ప్రకటించి, అక్కడ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. దీంతో ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకునే ప్రక్రియ పూర్తికాగా, వివాదానికి ఎట్టకేలకు తెరపడింది. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం సురేందర్, పీఆర్ ఏఈ ప్రసాద్, సిసి పేరుగు మల్లయ్య, సర్పంచులు తేజావత్ శివాజీ, బోయిన వేణు, పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్, గ్రామ సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాలకు లైసెన్స్ తప్పనిసరి



ప్రజాపక్షం/కామేపల్లి: దీపావళి సందర్భంగా మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసే వ్యాపారులు సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతులు, లైసెన్సులు తప్పనిసరిగా పొందాలని కామేపల్లి ఎస్ఐ పి శ్రీకాంత్ సూచించారు. అనుమతులు పొందిన వారు ప్రభుత్వం నిర్దేశించిన ప్రదేశాల్లోనే, అగ్ని మాపక శాఖ భద్రతా ప్రమాణాలు పాటిస్తూ దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు. అనుమతులు లేకుండా బాణసంచా నిల్వ చేసినా, విక్రయించినా, నిర్ణీత ధరల కంటే అధికంగా అమ్మినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులందరూ పోలీసు, అగ్నిమాపక శాఖ నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు.

సర్పంచ్ సంతకం లేకుండానే ఇందిరమ్మ ఇళ్ల తీర్మానాలు

-అర్హత లేని వారికి మంజూరుపై అభ్యంతరం
-కలెక్టర్ స్పందించకుంటే న్యాయపోరాటం



ప్రజాపక్షం/కారేపల్లి: సింగరేణి మండలం గంగారం తండాలో సర్పంచ్ సంతకం, పంచాయితీ కార్యదర్శికి సమాచారం లేకుండానే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై కాంగ్రెస్ నాయకులు తీర్మానాలు చేయడాన్ని సర్పంచ్ కిరణ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికి, రాజకీయ ప్రాధాన్యత కలిగినవారికి లబ్ధి చేకూర్చేలా తీర్మానాలు చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసి వివరించడంతో పాటు ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సర్పంచ్ సంతకం లేకుండా ప్రతిపాదించిన ఏడు ఇళ్లను విచారించగా, నాలుగు ఇళ్లకు డాబాలు ఉండటంతో తిరస్కరించినట్లు వెల్లడించారు. ఇళ్ల ఎంపికలో అర్హులకే ప్రాధాన్యతనిస్తూ, జీవో ప్రకారం పారదర్శకంగా వ్యవహరించాలని కిరణ్ డిమాండ్ చేశారు. కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయకుంటే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

మహిళపై లైంగిక వేధింపుల కేసులో మూడేళ్ల జైలు

ప్రజాపక్షం/కారేపల్లి: మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడి, బెదిరింపులకు గురి చేసిన కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి ఖమ్మం కోర్టు మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ 10వేల జరిమానా విధించింది. కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2019లె నమోదైన క్రైమ్ నంబర్ 48/2019 కేసులో మేకలతండాకు చెందిన భూక్యా లచ్చిరాంపై ఐపీసీ సెక్షన్లు 354,506 కింద కేసు నమోదైంది. విచారణలో నేరం రుజువు కావడంతో ఖమ్మం మూడవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ ప్రవీణ్ కుమార్ ఈ మేరకు తీర్పు వెలువరించారు. ఈ కేసులో మొదటి దర్యాప్తు అధికారిగా ఏఎస్ఐ బి కృష్ణ ప్రసాద్, ప్రధాన దర్యాప్తు అధికాఇగా పి వెంకన్న సమర్థవంతంగా విచారణ చేపట్టారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్ సిహెచ్ నాగేశ్వరరావు, ఏపీపీ గాయత్రి, బ్రీఫింగ్ ఆఫీసర్ ఎస్ఐ పి గోపి, లైజన్ అధికారి ఎస్ఐ కే శ్రీకాంత్ కేసు విచారణలో సహకరించారు. వీరిని అడిషనల్ డీసీపీ రామానుజం అభినందించారు.

రైతుల రుణాల రీ షెడ్యూలింగ్ చేపట్టాలి



-రెండవ పంట సాగుకు అవకాశం లేదు
-బ్యాంకర్లు, అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : కరువు పరిస్థితుల నేపథ్యంలో అర్హులైన రైతుల రుణాలను రీ షెడ్యూలింగ్ చేసేందుకు బ్యాంకులు తక్షణ చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులతో కరువు పరిస్థితులు, రైతుల రుణాల పునర్ వ్యవస్థీకరణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి సమీక్షించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం మరి కొంత కాలం కొనసాగే అవకాశం ఉన్నందున జలాశయాలు, చెరువుల్లో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాల కోసం మాత్రమే వినియోగించాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెండవ పంట సాగుకు ఏ మాత్రం అవకాశం లేదన్నారు. కరువు పరిస్థితులను నిర్దేశించేందుకు నిర్దేశించిన ప్రమాణాల ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించగా ఖమ్మం జిల్లాలో 17 మండలాలు ఈ జాబితాలో ఉన్నాయన్నారు. జిల్లాలో ఏడు మండలాలు మోస్తారు కరువు, 10 మండలాలు తీవ్ర కరువు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించినట్లు తెలిపారు. కరువు ప్రభావిత ప్రాంతాలలో రైతులకు ఆర్థికంగా ఉపశమనం కల్పించేందుకు వ్యవసాయ స్వల్పకాలిక రుణాలు, పంట రుణాలు, టర్మ్ రుణాలు, వ్యవసాయంపై ఆధారపడిన ఇతర కార్యకలాపాలకు సంబంధించిన అర్హమైన రుణాల చెల్లింపులను పునర్ వ్యవస్థీకరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తీవ్ర కరువు ప్రభావిత 10 మండలాల్లో అర్హులైన రైతుల రుణాల చెల్లింపు వ్యవధిని 60 నెలల వరకు పొడిగించడంతో పాటు 12 నెలల మారటోరియం కల్పించాలన్నారు. మోస్తారు కరువు ప్రభావిత ఏడు మండలాల్లో రుణాల చెల్లింపు వ్యవధిని 36 నెలల వరకు పొడిగించి 12 నెలల మారిటోరియం కల్పించాలన్నారు. రుణాల రీ షెడ్యూలింగ్ అనేది రుణమాఫీ కాదని తిరిగి చెల్లించేందుకు అదనపు సమయం కల్పించే ప్రక్రియ మాత్రమేనని ఈ విషయంపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. రుణాల పునర్ వ్యవస్థీకరణ అనంతరం అర్హత కలిగిన రైతులకు అదనపు రుణాలను మంజూరు చేసే అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. కరువు పరిస్థితుల్లో రైతులకు అవసరమైన ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు సమస్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం రవిప్రసాద్, డిసివో గంగాధర్, వ్యవసాయ, బ్యాంక్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌బిఐటి విద్యార్థినికి రూ. 9.60 లక్షల వేతనం



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ప్రాంగణ నియామకాల్లో ఎస్‌బిఐటి కళాశాలకు చెందిన ఈసిఈ నాల్గవ సంవత్సరం విద్యార్థిని కేశమోని నందిని రూ. 9.60 లక్షల ప్యాకేజీతో ఉద్యోగానికి ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గురువారం కళాశాలలో ప్రముఖ సిఏడి, సిఏఈ సంస్థ ఎలేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రాంగణ నియామకాల్లో నందిని ఉత్తమ ప్రతిభ కనబర్చి కంప్యూటర్ ఎయిడెడ్ ఇంజనీర్ ప్రాజెక్టు ఇంజనీర్‌గా ఎంపికైందని గుండాల కృష్ణ తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక నైపుణ్య శిక్షణ, కమ్యూనికేషన్ స్కిల్స్, అధునీక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం వల్లే ఇలాంటి ఉన్నత విజయాలు సాధ్యమవుతున్నాయన్నారు. విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థల్లో భారీ వేతనాలతో ఉద్యోగాలు సాధించేలా ఎస్‌బిఐటి కళాశాల నిరంతరం కృషి చేస్తుందని వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ పుణే కేంద్రంగా 2015 నుండి సిఏఈ, సిఏడి రంగాలలో సేవలు అందిస్తున్న ఎలేషన్ సంస్థ తమ కళాశాల విద్యార్థిని రూ. 9.60 లక్షల వేతనంతో శాశ్వత వర్క్‌ఫ్రం హోం పద్ధతిలో ఎంపిక చేయడం గర్వకారణమన్నారు. నందిని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉద్యోగం సాధించిన విద్యార్థిని నందినిని కళాశాల యజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగం అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, వివిధ విభాగాల అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నష్టపోయిన ప్రతి రైతుకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి



- మాజీ ఎమ్మెల్యే మెచ్చా



ప్రజాపక్షం/ అశ్వారావుపేట : మురసు తుఫాన్ ప్రభావంతో అశ్వారావుపేట మండలంలో రైతులకు ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లిన నేపథ్యంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు దెబ్బతిన్న ప్రాంతాల్లో గురువారం పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. దెబ్బతిన్న పంట పొలాలు, గండ్లు పడిన చెరువులు, కొట్టుకు పోయిన రహదారులను పరిశీలిస్తూ బాధిత రైతులతో నేరుగా మాట్లాడి వారి కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి విపత్తు వారి ఆశలను ఆవిరి చేసిందని మెచ్చా ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి రైతును గుర్తించి సమగ్రంగా పంట నష్టం అంచనా వేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా అర్హులైన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మజీ జెడ్పిటిసి జూపల్లి రమణారావు, మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, మోహన్ రెడ్డి, యుఎస్ ప్రకాశ్‌రావు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి : కట్టా



ప్రజాపక్షం/వైరా: మురుసు తుఫాన్ ప్రభావంతో వైరా నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షాలకు రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించి, బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా వరి సాగు అధిక విస్తీర్ణంలో జరుగుతుందని, ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో వరి కోత దశకు చేరుకోగా, మరికొన్ని ప్రాంతాల్లో గింజ పోసుకునే దశలో ఉందన్నారు. ఈ తరుణంలో కురిసిన భారీ వర్షాలకు వరి పొలాలు నీటమునిగి పంట నేలకొరిగిందని, చేతికొచ్చే సమయంలో పంట దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికే ఎల్‌నినో ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వరి రైతులకు, తుఫాన్ మరో పెద్ద దెబ్బగా మారిందన్నారు. వరితో పాటు పత్తి, మిరప, మొక్కజొన్న రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. పత్తి ఏరే దశలో ఉన్న సమయంలో భారీ వర్షాలు కురవడంతో పత్తి తడిసి నాణ్యత, దిగుబడి దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయశాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి వరితో పాటు ఇతర పంటలకు జరిగిన నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి పారదర్శకంగా సర్వే నిర్వహించాలని, ప్రభుత్వం ఆలస్యం చేయకుండా తగిన పంట నష్టపరిహారం ప్రకటించి రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు ప్రభుత్వాన్ని కోరారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



ప్రజాపక్షం/మధిర: మధిర మండలం పిహెచ్‌సి దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు ఆదేశాల మేరకు ఇల్లూరు హైస్కూల్ నందు హెచ్ఎం సుబ్బారావు అధ్యక్ష తన విద్యార్థిని, విద్యార్థులకు పొగాకు ఉత్పత్తుల నిషేధం మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పలు ఆరోగ్య రక్షణ కార్యక్రమాలపై సంపూర్ణంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర్లు, హెచ్ఎం సుబ్బారావు, హెల్త్ సూపర్‌వైజర్ జానపద కళాకారుడు లంకా కొండయ్య పాల్గొని ఈనాటి బాల, బాలికలే రేపటి పౌరులుగా ఎదగాలి అంటే సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉండాలని సమాజంలో ఎన్నో రుగ్మతలు మన మధ్యనే ఉంటాయి. కనుక వాటికి దూరంగా ఉండి మంచి విద్యార్థులుగా గొప్ప పేరు తెచ్చుకోవాలని వారు సూచించారు. అనంతరం లంకా కొండయ్య ఆరోగ్య రక్షణపై జానపద గీతాలు ఆలపించి విద్యార్థులను అలరించి నాడు సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్స్ గురించి వివరించారు. అనంతరం మధ్యాహ్న భోజనం వండే విధానం పరిశీలించి మధ్యాహ్న భోజన సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, ఏఎన్ఎం సత్యవాణి, ఆశా కార్యకర్త చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ జన్మదిన వేడుకలను వైరాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్నేహితులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కట్ల సంతోష్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు భగవంతుడు తనకు మంచి ఆరోగ్యం, ఆయుష్షు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజాక్షేత్రంలో ప్రజల మధ్య ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజాసేవే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి కిరణ్, పోలూరుసైదులు, కట్ల ప్రసాద్, సమీర్, రవి, వాసు, ముదిగొండ మహేష్, ముదిగొండ సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు

ఆపరేషన్‌కు ఆర్థిక సాయం చేయాలని వేడుకోలు



ప్రజాపక్షం/వైరా: వైరాకు చెందిన పంది వీరమ్మ పెద్ద కుమారుడు నాగరాజు బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ప్రస్తుతం శస్త్రచికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వైద్యుల సూచన మేరకు ఆపరేషన్‌కు సుమారు లక్ష రూపాయల వరకు ఖర్చవుతుందని తెలిసింది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వీరమ్మ కుటుంబానికి ఇంత పెద్ద మొత్తాన్ని భరించడం భారంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న వైరా మున్సిపాలిటీ రెండో వార్డు కౌన్సిలర్ తిరుపతి, శివకుమారి శ్రీను మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ధాతలు, స్వచ్ఛంద సంస్థలు, మానవతావాదులు స్పందించి పంది నాగరాజు శస్త్ర చికిత్స చేతనైన ఆర్థిక సహాయ అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మీరు చేసే చిన్న సహాయం నిండు ప్రాణాన్ని కాపాడటమే కాకుండా ఆ కుటుంబానికి కొండంత అండగా నిలుస్తుంది.

శ్రీ కృష్ణప్రసాద్‌ని పరామర్శించిన మంత్రి తుమ్మల



ప్రజాపక్షం/మధిర: జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్‌ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం మధిరలోని వారి స్వగృహంలో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. కళాకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట సహచరులు, ప్రముఖులు, కళాకారుల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

లడక్ బజార్‌లో ప్రత్యేక వైద్యశిబిరం



ప్రజాపక్షం/మధిర: వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో మధిర పట్టణంలోని లడక్ బజార్‌లో గురువారం ప్రత్యేక వైద్యశిబిరాన్ని నిర్వహించారు. దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పృథ్వీరాజ్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పల్లె దవాఖాన వైద్యురాలు వి.హేమలత ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాల కారణంగా దోమల వృద్ధి చెందే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభరగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వివరించారు. ఈ వైద్యశిబిరంలో ఏఎన్ఎంలు వై.లక్ష్మి, జి.సావిత్రి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రోడ్లు డ్రైన్లు విద్యుత్ పునరుద్ధరణకు కృషి చేయాలి



- ప్రజాక్షేత్రంలో ఉంటూ తగిన గుర్తింపు తెచ్చుకోవాలి
- పట్టభద్రుల ఓటర్ల నమోదుపై దృష్టి సారించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా

ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం : పట్టభద్రుల ఎంఎల్‌సి ఓటర్ల నమోదు ప్రక్రియను ముమ్మరంగా నిర్వహించి అర్హులైన ప్రతీ గ్రాడ్యుయేట్ పేరును ఓటరు జాబితాలో చేర్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. చుంచుపల్లి మండల పరిధిలోని సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో గురువారం సిపిఐ పక్ష స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఆయన ముఖ్యాతిథిగా హాజరై ఎంఎల్‌సి ఓట్ల నమోదు ప్రక్రియపై కార్పొరేటర్లు సర్పంచ్‌లు వార్డు సభ్యులు పార్టీ ముఖ్య నాయకులతో సమగ్ర సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ ఓట్ల నమోదుకు ఒక్కరోజు మాత్రమే గడువుందని అంతా ప్రత్యేక చొరవచూపాలన్నారు. ఇంకా మిగిలిపోయిన పట్టభద్రులను క్షేత్రస్థాయిలో గుర్తించి వెంటనే ఓటు నమోదు చేసుకునేలా ప్రజాప్రతినిధులు ప్రోత్సహించాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరుస తుఫాన్ల వల్ల పల్లెలు పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులను అప్రమత్తం చేయాలని దెబ్బతిన్న గ్రామీణ రహదారులు మురుగు కాలువలు విద్యుత్ సరఫరా వ్యవస్థలను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించేలా సంబంధిత అధికారులను నిరంతరం అప్రమత్తం చేయాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని స్థానిక ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివ రావు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాలక యంత్రాంగంపై ఒత్తిడి తీసుకురావాలని స్పష్టం చేశారు. పేద ప్రజలు కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం సిపిఐ తలపెట్టే ప్రతీ పోరాటంలోనూ స్థానిక ప్రజా ప్రతినిధులు ముందుండి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మేయర్ మూడ్ గణేష్ నాయకులు కంచర్ల జమలయ్య వాసిరెడ్డి మురళీ, ఎండి యూసుఫ్ మునిగడప వెంకటేశ్వర్లు ధనరాజు గద్దం సతీష్ భవాని సాంబిరెడ్డి మునిగడప పద్మ ధనలక్ష్మీ సహేరా మొహమ్మద్ దుర్గయ్య బోయిన విజయ్ కుమార్ గుర్రం వెంకటేశ్వర్లు సుధాకర్ బండి నర్సింహా దాసరి శ్రీనివాస్ నామా కీర్తి శాంతిశ్రీ శ్యామల అన్న పూర్ణ హరిత తదితరులు పాల్గొన్నారు.

స్మశానవాటికల పరిశుభ్రతకు ప్రాధాన్యత

- మేయర్ మూడ్ గణేష్

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : స్మశాన వాటికల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మేయర్ మూడ్ గణేష్ అధికారులను ఆదేశించారు. 24వ డివిజన్ పరిధిలోని స్మశాన వాటికలో గురువారం ఆయన స్వయంగా పర్యటించి అక్కడ పేరుకుపోయిన పిచ్చిచెట్లు ముళ్లపొదల తొలగింపు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్మశాన వాటికలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో పారిశుధ్య లోపం లేకుండా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. పెరిగిన కంపచెట్లను పూర్తిగా తొలగించి మార్గాలను సాఫీగా చేయాలని సూచించారు.



పనుల్లో నాణ్యత లోపించకుండా వేగంగాపూర్తి చేయాలని ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఇల్లందును తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలి

ప్రజాపక్షం/ఇల్లందు: ఇల్లందు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయూకేఎస్)ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు బుర్ర వెంకన్న, డివిజన్ అధ్యక్షుడు శ్రీరామ కోటయ్య, మండల కార్యదర్శి బండారి సత్యం, మండల అధ్యక్షుడు జూకంటి గాంధీ మాట్లాడుతూ వర్షాభావంతో చెరువులు ఎండిపోయి, ఆయకట్టు భూములు బీడుగా మారాయని, బోర్ల కింద సాగైన పంటలు సైతం సగానికి పైగా ఎండిపోయాయని తెలిపారు. వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని, పంట రుణాలు రద్దు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని, వర్షాధార పంటలకు సబ్సిడీ విత్తనాలు, పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఎరువుల యాప్‌లను రద్దు చేసి అవసరమైన ఎరువులను



అందించాలని కోరారు. సమగ్ర నివేదికను కలెక్టర్‌కు పంపి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బుర్ర రాఘవులు, చిత్తలూరి బాలస్వామి, సువర్ణపాక ధర్మయ్య, భూక్య పాషా, కుంజ సమ్మయ్య, అజ్మీరా సక్రాం, చందవత్ బాలు, బండి నారాయణ, వజ్జ వీరభద్రం, వల్లోజు చంద్రశేఖర్, గాదె సత్యనారాయణ, చందవత్ లక్ష్మణ్, గొగ్గల స్వామి(మర్రిగూడెం) పాల్గొన్నారు.

బౌద్ధులు నడియాడిన నేల ఎంత విస్తీర్ణం..?

-బౌద్ధక్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
-రేపు నేలకొండపల్లికి పురావస్తు నిపుణుడు షిండే రాక
-రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ నాగరాజు

ప్రజాపక్షం/నేలకొండపల్లి : నేలకొండపల్లి బౌద్ధక్షేత్ర చారిత్రక ఆనవాళ్ల అన్వేషణకు పురావస్తు శాఖ మరో అడుగు ముందుకేసింది. దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద బౌద్ధక్షేత్రంగా గుర్తింపు పొందిన ఈ ప్రాంతంలో బౌద్ధులు నివసించిన ప్రదేశాలు, నడియాడిన పరిసరాల విస్తీర్ణం ఎంతవరకు ఉందన్న అంశంపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. భవిష్యత్తులో మరిన్ని తవ్వకాలు చేపట్టేందుకు అనువైన ప్రాంతాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. బౌద్ధక్షేత్ర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో భాగంగా గురువారం రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ డాక్టర్ పి.నాగరాజు ఆధ్వర్యంలో సాంకేతిక నిపుణుల బృందం పర్యటించింది. తొలుత ప్రధాన బౌద్ధక్షేత్రంతో పాటు పరిసర ప్రాంతాలు, భూములను పరిశీలించింది. అనంతరం బైరాగిగుట్ట పరిసర ప్రాంతాల్లో పర్యటించి కొన్ని ప్రాంతాల్లో తవ్వకాలు చేపట్టింది. ఈ సందర్భంగా బౌద్ధుల నివాసానికి సంబంధించిన చారిత్రక ఆనవాళ్లను గుర్తించి సేకరించింది. బౌద్ధులు ఏయే ప్రాంతాల్లో నివసించారు..? వారి జీవన ఆనవాళ్లు ఎంత విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి..? భవిష్యత్తులో ఎక్కడెక్కడ తవ్వకాలు చేపట్టాలన్న అంశాలపై అధికారులు ప్రాథమికంగా పరిశీలన జరిపారు.



ఈ సందర్భంగా పురావస్తు శాఖ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు బౌద్ధక్షేత్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. బౌద్ధుల నివాసానికి సంబంధించిన ఆనవాళ్లు ఉన్న ప్రాంతాలను గుర్తిస్తున్నామని, వాటి ఆధారంగా భవిష్యత్తులో మరిన్ని తవ్వకాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. బౌద్ధక్షేత్రంతో పాటు పరిసర ప్రాంతాల చారిత్రక ప్రాధాన్యతను మరింత లోతుగా అధ్యయనం చేసేందుకు పురావస్తు నిపుణుడు షిండే శనివారం నేలకొండపల్లికి రానున్నట్లు తెలిపారు. ఆయన పర్యటనలో బౌద్ధక్షేత్ర అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌పై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరిశీలనలో అసిస్టెంట్ డైరెక్టర్ గంగాదేవి, జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, తహసీల్దార్ పి. రాంప్రసాద్, జీపీవో జానిమియా, తెలంగాణ యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది మరికంటి వెంకట్, సిద్ధార్థ యోగా విద్యాలయం వ్యవస్థాపకులు కె.వై.రామచంద్రరావు, రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు, ఎన్విరాన్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ దుద్దెల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరద ఉధృతికి కొట్టుకుపోయిన హైలెవల్ వంతెన

-నడుములోతు నీటిలో గర్భిణీని వాగు దాటించిన సర్పంచ్

ప్రజాపక్షం/ములకలపల్లి: మురసు తుఫాను ప్రభావంతో కురుస్తున భారీ వర్షాలకు ములకలపల్లి మండలం మొగరాలగొప్ప గ్రామ సమీపంలోని హైలెవల్ వంతెన పూర్తిగా కొట్టుకు పోయింది. దీంతో గ్రామస్తులు రాక పోకలు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం గ్రామానికి చెందిన ఓ గర్భిణీకి పురిటి నొప్పులు రావడంతో సర్పంచ్ కొన్సా ఆదిలక్ష్మీ స్పందించారు. నడుములోతు వరద నీటిలో ఆమెను వాగు దాటించి అత్యవసర సహాయం అందించారు. సర్పంచ్ చొరవపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వంతెన లేక అత్యవసర వైద్య సేవలకు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేసి, వంతెన పునర్నిర్మాణం చేపట్టాలని కోరారు.



తుఫాను బాధిత రైతులకు పరిహారం చెల్లించాలి

ప్రజాపక్షం/నేలకొండపల్లి : తుఫాను ప్రభావంతో నేలవాలిన వరి పంటలను గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు పాగడ్డి సుధాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరు గాలం కష్టపడి సాగు చేసిన పంట దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ.40 వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారని విమర్శించారు. ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కొండ హర్షవర్ధన్, నాయకులు గోపి, కుండా ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.



పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా డా.బూసిరెడ్డి

ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం : నల్గొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా భద్రాచలంకు చెందిన డా. బూసిరెడ్డి శంకర్ రెడ్డిని ఎంపిక చేసినట్లు టిఆర్ఎస్(డి) పార్టీ అధ్యక్షులు నరాల సత్యనారాయణ ప్రకటించారు. జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బూసిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూసిరెడ్డి రోటరీ గవర్నర్‌గా తెలుగు రాష్ట్రాల్లో విశిష్ట సేవలు అందించారని చెప్పారు. సుదీర్ఘ రాజకీయ సామాజిక సేవా అనుభవం ఉన్న వ్యక్తి అని గ్రాడ్యుయేట్ల గొంతుకగా నిరుద్యోగుల ఆశా జ్యోతిగా ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుతారని చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రతీ నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ల కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రజా సంఘాలు, అధ్యాపక ఉపాధ్యాయ సంఘాలు న్యాయవాద సంఘాలు మద్దతు తెలిపినట్లు చెప్పారు. అనంతరం బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ 40 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన రాజకీయ అనుభవం ఉందన్నారు. తాను ఎంఎల్‌సిగా ఎన్నికైతే నిరుద్యోగ యువత గ్యాడ్యుయేట్ల అభివృద్ధి కోసం పని చేస్తానని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కొనసాగుతున్న 1/70 చట్టానికి వ్యతిరేకంగా పోరాటాలు సాగిస్తామని, జిల్లాలో గిరిజనేతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అంశంపై కూడా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రాడ్యుయేట్లు తమ ఓటును మొదటి ప్రాధాన్యతగా తనకు వేసి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కాంపల్లి ప్రదీప్‌కుమార్ సాధు శంకర్ నందన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం : మురసు తుఫాను బాధిత రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం ఉమ్మడి కారుకొండ పంచాయితీలో తుఫాను ధాటికి దెబ్బతిన్న పంటలను గురువారం సిపిఐ ప్రతినిధి బృందం పరిశీలించింది. నేలమట్టమైన వరి నీట మునిగిన పత్తి పొదైన మిరప పంటలను పరిశీలించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రగిరి మాట్లాడుతూ అప్పులు తెచ్చి సాగు చేస్తే చేతికొచ్చిన పంటలు నాశనమైన రైతులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టినపెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఏర్పడి రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ రెవెన్యూ అధికారులతో క్షేత్రస్థాయిలో సర్వే జరిపి పంటనష్టాన్ని సమగ్రంగా లెక్కలు కట్టాలని కోరారు. బాధిత రైతులకు యుద్ధ ప్రాతిపదికన పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కళ్లెం సత్యనారాయణ గౌడి చక్రయ్య కళ్లెం పూర్ణచ ంద్రరావు ఎల్లావుల ఉపేందర్ కళ్లెం మల్లయ్య శ్రీ శైలం ఎల్లావుల వెంకటేశ్వర్లు కళ్లెం పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.



మేట్లకు వీబీజీ రామ్‌జీపై శిక్షణ

ప్రజాపక్షం/ఆళ్లపల్లి: ఆళ్లపల్లి మండలం మర్కోడ్ గ్రామ పంచాయితీ రైతు వేదికలో మేట్లకు వీబీజీ రామ్‌జీ పథకంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మేట్లకు పథకం అమలుపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీడీవో, ఏపీవో, ఈసీ, టీవీలు, ఎఫ్‌ఏలు, మేట్లు పాల్గొన్నారు.



శరత్ ఆర్థో అండ్ స్పైన్‌కేర్ ఆసుపత్రి ప్రారంభం

-ప్రారంభించిన మంత్రి తుమ్మల, ఎంపీ వద్దిరాజు





ప్రజాపక్షం/ఖమ్మం వైద్యవిభాగం: ఎముకలు, కీళ్లు, వెన్నెముక సంబంధిత వ్యాధులకు అత్యాధునిక వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ఖమ్మంలో ఏర్పాటు చేసిన శరత్ ఆర్థో అండ్ స్పైన్‌కేర్ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేతశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలు గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ ఆసుపత్రి ద్వారా ప్రముఖ ఆర్థోపెడిక్,స్పైన్ వైద్యనిపుణులు డాక్టర్ శరత్‌చంద్ర మందడపు వైద్యసేవలు అందించనున్నారు. ఎంఎస్ ఆర్థోపెడిక్స్ పూర్తి చేసిన ఆయన జపాన్‌లోని ఒకయామా రోసాయ్ ఆసుపత్రిలో స్పైన్ విభాగంలో ఫెలోషిప్‌తో పాటు స్పైన్ సర్జన్‌గా సేవలు అందించనున్నారు. ఆధునిక వైద్య చికిత్సతో పాటు రోగులకు ఆప్యాయతతో కూడిన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం ఖమ్మం వైద్య రంగంలో మరో ముందడుగు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, టిపిసిసి మెంబర్ పైడి పల్లి కిషోర్‌కుమార్, కర్నాటి రాంమోహన్‌రావు, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కరివేద సుధాకర్, ఆర్ఎంపీడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, పలు హాస్పటల్స్ వైద్యులు, ప్రముఖులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా అక్రమ నిల్వలపై టాస్క్‌ఫోర్స్ దాడులు



ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : అనుమతులు లేకుండా ఆక్రమంగా నిల్వఉంచిన దీపావళి బాణాసంచా దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. టాస్క్‌ఫోర్స్ ఏసిపి సత్యనారాయణ ఆదేశాల మేరకు సిఐ ఉదయ్ కుమార్ సిబ్బందితో కలిసి గురువారం నగరంలోని చర్చికాంపౌండ్ ప్రాంతంలో ఓ దుకాణంపై దాడి చేసి అక్రమంగా నిల్వఉంచిన లక్షరూపాయల విలువచేసే టపాసులను స్వాధీనం చేసుకుని వన్ టౌన్ పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ ఏసిపి మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా టపాసులు నిల్వ ఉంచడం, విక్రయించడం చట్ట రిత్యా నేరమన్నారు. ప్రజల ప్రాణ, ఆస్తులకు ప్రమాదం కలిగించే విధంగా నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీపావళి పర్వదినాన్ని ప్రజలు సురక్షిత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనుమతులు కలిగిన బాణాసంచా దుకాణాలలో మాత్రమే టపాసులు కొనుగోలు చేయాలని సూచించారు. అక్రమ నిల్వలు, విక్రయాలపై సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

ఆదర్శ గ్రామపంచాయతీగా ఇల్లూరు ఎంపిక



ప్రజాపక్షం/మధిర: కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా గ్రామాల్లోని జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పారిశుద్ధ్య కార్యక్రమాలు ఇతర వాటిలి పరిగణనలోకి తీసుకొని గ్రామపంచాయతీలను పిఎం ఏజెఏవై ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ద ఆదర్శ గ్రామపంచాయతీలను ఎంపిక చేయడం జరిగింది. దానిలో భాగంగా మధిర మండలం నుండి ఇల్లూరు గ్రామం ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామంలోని కుల మత రాజకీయాలకు అతీతంగా ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, భవిష్యత్తులో కూడా అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేపట్టి ఆదర్శ గ్రామంగా ముందుకు వెళతామని ఈ సందర్భంగా ఆదర్శ గ్రామంగా ఎంపిక కావడం పట్ల కేంద్ర మాజీ ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన జిల్లా, మండల అధికారులకు సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తుఫాన్ దెబ్బకు నేలరాలిన పంటలు

-దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మాజీ ఎంఎల్ఏ సండ్ర



ప్రజాపక్షం/ తల్లాడ : తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన పంటలను సత్తుపల్లి మాజీ ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య గురువారం పరిశీలించారు. తల్లాడ మండలంలోని గొల్లగూడెం, బిల్లిపాడు గ్రామాల్లో పర్యటించి తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు తుఫాన్ కారణంగా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లాడ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, వెంకట్‌లాల్, గొల్లగూడెం సర్పంచ్ వీర కృష్ణ, బ్రహ్మం, జివిఆర్, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

వరద ముంపులో పంట పొలాలు

-రైతన్నకు కడగండ్లు
-గ్రీన్‌ఫీల్డ్ హైవేతో వరద ప్రవాహానికి ఆటంకం
-చేతికొచ్చిన పంట నీటి పాలు



ప్రజాపక్షం/సత్తుపల్లి: మురుసు తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు రైతన్నకు కన్నీటిని మిగిల్చాయి. నిన్నటి వరకు వర్షాల కోసం ఎదురుచూసిన రైతులు.. నేడు వరద నీటిలో మునిగిన పంటలను చూసి ఆందోళన చెందుతున్నారు. సత్తుపల్లి మండలంలోని సదాశివునిపాలెం, సిద్ధారం, కృష్ణాపురం, తుమ్మూరు, పాకలగూడెం, అయ్యగారిపేట, కాకర్లపల్లి తదితర గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగి చెరువులను తలపిస్తున్నాయి.సదాశివునిపాలెం,తుమ్మూరు, కిష్టాపురం మీదుగా నిర్మించిన గ్రీన్‌ఫీల్డ్ హైవే సహజ వరద నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన కల్వర్టులు, డ్రైనేజీ మార్గాలు లేక వర్షపు నీరు పంట పొలాల్లోకి చేరుతున్నట్లు పేర్కొంటున్నారు. నెలల తరబడి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంట చేతికొచ్చే సమయంలో నీట మునగడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలని, గ్రీన్‌ఫీల్డ్ హైవే వద్ద నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులను సాంకేతికంగా పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. అదనపు కల్వర్టులు, డ్రైనేజీ మార్గాలు ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆర్ఎంను కలిసిన ఈయు నాయకులు



ప్రజాపక్షం/ ఖమ్మం : ఆర్టిసి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు గురువారం ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఖమ్మం రీజియన్ పరిధిలోని ఎనిమిది డిపోల ఎంప్లాయీస్ యూనియన్ బాధ్యులను ఆర్ఎంకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎంను యూనియన్ నేతలు శాలువతో సత్కరించారు. కార్మికులు అత్యంత విశ్వాసంతో ఎంప్లాయీస్ యూనియన్‌ను గెలిపించారని నిత్యం కార్మికులకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు, రాష్ట్ర నాయకులు కె. అరుణకుమారి, రామారావు, బిఎస్‌రెడ్డి, పిల్లి రమేష్, జిఎస్‌రావు, జగన్నాథం, బుచ్చిబాబు, నాగుల మీరా, బాల్‌రావు, రాజేష్, కృష్ణా, నజీబ్, సాయికుమార్, షాకీర్, ఈశ్వర్‌రావు పాల్గొన్నారు.

కాపు సంఘం (పటేల్స్) జిల్లా అధ్యక్షునిగా శెట్టి



ప్రజాపక్షం/ ఖమ్మం : తెలంగాణ మున్నూరుకాపు సంక్షేమ సంఘం (పటేల్స్) జిల్లా అధ్యక్షునిగా శెట్టి రంగారావు ఎన్నికయ్యారు. గురువారం మున్నూరు కాపు హాస్టల్‌లో రాపర్తి శరత్ అధ్యక్షతన జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షులుగా శెట్టి రంగారావు, ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు, కోశాధికారిగా మాధంశెట్టి హన్మంతరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మేకల భిక్షమయ్య, శ్రీహరి, కనకం జనార్ధన్‌రావు, కనిశెట్టి నర్సయ్య, కట్ల రంగారావు, పసుపులేటి వీరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శెట్టి రంగారావు మాట్లాడుతూ ప్రతి మండలం, ప్రతి గ్రామంలోనూ కాపు కులస్తులను సభ్యులుగా చేర్చి సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. గతంలో సంఘ బలోపేతానికి కృషి చేసిన వారి సేవలను మననం చేసుకుంటూ ముందుకు సాగుతామని రంగారావు తెలిపారు.

మహిళలపై దాడి అమానుషం



ప్రజాపక్షం/ ఖమ్మం : క్రిస్టియన్ మహిళలపై హైదరాబాద్‌లో దాడి చేయడం, అసభ్య పదజాలంతో దూషించడం అమానుషమని క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ పేర్కొంది. ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి జాయింట్ యాక్షన్ కమిటీ విజ్ఞప్తి చేసింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని దుశ్చర్యలకు పాల్పడుతున్న అల్లరి మూకలను అరికట్టాలన్నారు. ఈ మేరకు గురువారం సమావేశం నిర్వహించి బాధితులకు మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో తుంపాల కృష్ణమోహన్, ఆనంద్‌బాబు, తిమోతి, మాచర్ల శేఖర్ బాబు, సంతోష్, రాజారత్నం, అభిషేక్, ప్రసాదరావు, జాన్ కాంతారావు, ప్రవీణ్, పిల్లి దాస్, మందా సంజీవరావు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ మాధవి దంపతులకు సన్మానం



ప్రజాపక్షం/ తల్లాడ : తిరువూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ పసుపులేటి మాధవి దంపతులను తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన నాయకులు గురువారం సన్మానించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న ఆమెకు తల్లాడ మాజీ ఎంపిపి దొడ్డ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపి దంపతులను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నం కృష్ణయ్య, నరేష్, కృష్ణ ఉన్నారు.

లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ



ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం తల్లాడ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు దగ్గుల మోహన్‌రెడ్డి, బొడ్డు శ్రీనులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. తల్లాడ పట్టణంలో అర్హులైన లబ్ధిదారులందరికీ జిల్లా మంత్రుల సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు వచ్చేవిధంగా కృషి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యుగంధర్, రామారావు, లబ్ధిదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓట్ల నమోదు వేగవంతం చేయాలి



ప్రజాపక్షం/ తల్లాడ : ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎంఎల్సి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని గురువారం తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లాడ పట్టణంలో గడప గడపకు వెళ్లి ఎంఎల్సి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సి అభ్యర్థి సర్వోత్తమరెడ్డి గెలుపే ధ్యేయంగా కృషి చేయాలన్నారు. ఎంఎల్సి ఎన్నికల్లో స్థానిక శాసన సభ్యురాలు మట్టా రాగమయి ఆధ్వర్యంలో ఎక్కువ మెజార్టీ సత్తుపల్లి నియోజకవర్గం నుండి వచ్చేవిధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం నాయకులు రామారావు, వెంకటరెడ్డి, పట్టభద్రులు పాల్గొన్నారు.